




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 97 | శుక్రవారం 9 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 97 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 9 FRIDAY MAY 2025 PAGES : 8 Rs :2-00


## ఉద్రిక్తతలకు తెరలేపింది పాకిస్థానే - 'ఆపరేషన్ సిందూర్'పై భారత్



**జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి పాక్ కాల్పుల ఉద్ధృతి: కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, రాజౌరి సెక్టార్లలో దాడులు**

**పాక్ కాల్పుల్లో 3 మహిళలు, 5 చిన్నారులతో సహా 16 మంది అమాయకుల మృతి**

**దాయాది చర్యలకు భారత్ బలమైన సమాధానం ఇచ్చిందన్న మహిళా సైనికాధికారులు**

**పాక్ సంయమనం పాటిస్తే, ఉద్రిక్తతలు పెంచబోమని స్పష్టీకరణ**

న్యూఢిల్లీ : సరిహద్దు గ్రామాల ప్రజలపై కాల్పులు జరిపి 16 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్నందునే ఇవాళ పాకిస్థాన్ పై దాడులు చేయాల్సి వచ్చిందని భారత వాయుసేన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషీ వెల్లడించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్, పీవోకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి విజయవంతం కాగా, ఈ సాహసోపేత ఆపరేషన్ కు ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషి, వాయుసేన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ నేతృత్వం వహించారు. ఆపరేషన్ అనంతరం వారిద్దరూ మీడియా ముందుకు వచ్చి బ్రీఫింగ్ ఇచ్చారు. ఇవాళ, పాక్ పై ఆపరేషన్ సిందూర్ 2.0 అనంతరం వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీ మరోసారి మీడియా ముందుకు వచ్చారు.జమ్మూ కశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాకిస్థాన్ సైన్యం తన దుందుడుకు చర్యలను మరింత తీవ్రతరం చేసిందని, అకారణంగా జరుపుతున్న కాల్పుల కారణంగా ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులతో సహా మొత్తం 16 మంది అమాయక భారతీయులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. పాకిస్థాన్ దుశ్చర్యలకు భారత సైనిక దళాలు ధీటుగా ప్రతిస్పందించాయని వారు తెలిపారు." జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, మేంధార్ మరియు రాజౌరి సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలు లేకుండానే మోర్టార్లు, భారీ శతఘ్నులతో కాల్పుల తీవ్రతను గణనీయంగా పెంచింది" అని తెలిపారు. ఈ కాల్పుల వల్ల అమాయకులైన పౌరులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాకిస్థాన్ సైన్యం జరుపుతున్న ఈ అకారణ కాల్పులను అడ్డుకోవడానికి, వారి మోర్టార్ మరియు శతఘ్నుల దాడులను నిలువరించడానికి భారత్ తప్పనిసరి పరిస్థితుల్లో ప్రతిస్పందించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. "పాకిస్థాన్ నుంచి వస్తున్న కాల్పులను ఆపడానికే భారత సైన్యం చర్యలు తీసుకుంది" అని వివరించారు.అయితే, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చకూడదనే నిబద్ధతతో భారత సాయుధ దళాలు ఉన్నాయని పునరుద్ఘాటించారు. "పాకిస్థాన్ సైన్యం సంయమనం పాటిస్తూ, ఒప్పందాలను గౌరవిస్తే, మేము కూడా ఉద్రిక్తతలను పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోము" అని పేర్కొన్నారు. సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామని, అయితే దేశ సార్వభౌమత్వాన్ని, పౌరుల భద్రతను కాపాడుకోవడంలో రాజీపడే ప్రసక్తే లేదని పరోక్షంగా హెచ్చరించారు.

## సినిమా చూపిస్తా..

## మామూలుగా ఉండదు..జగన్ మరో వార్నింగ్..!



అమరావతి: వైసీపీ నాయకులు, కార్యకర్తలకు రాష్ట్రంలో ఎదురవుతున్న వేధింపులపై పార్టీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వ వ్యవహారశైలి దారుణంగా ఉందన్నారు. బాధలనీ చూస్తున్నానని, భరోసా ఇస్తున్నానని తెలిపారు. జగన్ 2.0లో కార్యకర్తలకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. వారికి అన్ని విధాలా పూర్తి న్యాయం చేస్తామన్నారు. రాజంపేట మున్సిపాలిటీ, రామకుప్పం మండలం, మడకశిర మున్సిపాలిటీ, రొద్దం మండలం వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ భేటీ అయ్యారు.అక్రమ కేసులతో వేధిస్తున్న అధికారులు, పోలీసులను తాము అధికారంలోకి వచ్చాక విడిచిపెట్టేది లేదని, వారు ఎక్కడున్నా, సప్త సముద్రాల అవుతల ఉన్నా, రిటైర్ అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వారిని తప్పకుండా సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు. రాష్ట్రంలో విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు చేస్తున్నారని, ఈ పరిస్థితుల మధ్య పవిత్ర తులసి మొక్కల్లా, తెగువ చూపించి, విలువలతో కూడిన రాజకీయాలకు అర్థం చెప్పి, వాటిని చంద్రబాబుకు చూపి, నిలబడిన

3వ పేజీలో

## ఇది ఊహకందనిది

**కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



న్యూఢిల్లీ : భారత రక్షణ దళాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ నిర్వహించిన తీరు, దాని కచ్చితత్వం ఊహకందనిదని, ఇది అత్యంత ప్రశంసనీయమైన విజయమని ఆయన కొనియాడారు. మన సైన్యం చూపిన ధైర్యసాహసాలకు వారిని అభినందిస్తున్నానని ఆయన అన్నారు.'ఆపరేషన్ సిందూర్' గురించి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ఆపరేషన్ సిందూర్ అత్యంత కచ్చితత్వంతో నిర్వహించబడింది, ఇది ఊహకు కూడా అందని విషయం, చాలా ప్రశంసించదగినది" అని పేర్కొన్నారు. ఈ కీలకమైన ఆపరేషన్‌లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, ఈ చర్యలో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు మంత్రి తెలిపారు.ఈ ఆపరేషన్ యొక్క విశిష్టతను వివరిస్తూ, ఏ ఒక్క అమాయకుడికీ ఎలాంటి హాని కలగకుండా, అత్యంత కనిష్ట స్థాయిలో అనుబంధ నష్టంతో దీనిని పూర్తి చేయడం జరిగిందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇటువంటి సంక్లిష్టమైన ఆపరేషన్లను అతి తక్కువ నష్టంతో పూర్తి చేయడం భారత దళాల సామర్థ్యానికి, వ్యూహాత్మక నైపుణ్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. భద్రతా దళాల అంకితభావం, సాహసోపేతమైన చర్యల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.

## పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై విరుచుకుపడ్డ భారత సైన్యం



న్యూఢిల్లీ : భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది.ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి.చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది.ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మెర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

## ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో భారీ ఊరట: ఏసీబీ కేసు కొట్టివేత

అమరావతి: విశ్రాంత ఐపీఎస్ అధికారి, రాష్ట్ర నిఘా విభాగం మాజీ అధిపతి ఏబీ వెంకటేశ్వరరావుకు (ఏబీవీ) ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో బుధవారం భారీ ఊరట లభించింది. నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో ఆయనపై గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నమోదు చేసిన కేసును, విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఏసీబీ మోపిన అభియోగాలకు సరైన ఆధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది.భద్రత, నిఘా పరికరాల కొనుగోలు టెండర్ల ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో 2021 మార్చిలో ఏబీ వెంకటేశ్వరరావుపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన 2022లో హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ బుధవారం తుది తీర్పు వెలువరించారు.పిటిషనర్‌పై ఏసీబీ మోపిన ఆరోపణలు విచారణలో నిలబడవని, అవి అస్పష్టంగా, నిరాధారంగా ఉన్నాయని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. చట్టం ముందు ఈ అభియోగాలు చెల్లుబాటు కావని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ఏబీ వెంకటేశ్వరరావు దిగువ కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది.ఇటీవల జరిగిన తుది విచారణలో ఏబీ వెంకటేశ్వరరావు తరఫున సీనియర్ న్యాయవాది బి. ఆదినారాయణరావు వాదనలు వినిపించారు. భద్రతా పరికరాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించింది, కొనుగోలు కమిటీ, సాంకేతిక కమిటీలను ఏర్పాటు చేసింది నాటి



డీజీపీయేనని, ఆయా కమిటీలలో సీనియర్ అధికారుల పేర్లను మాత్రమే ఏబీవీ సూచించారని తెలిపారు. అధికార హోదాను అడ్డుపెట్టుకుని కమిటీల నిర్ణయాలను ప్రభావితం చేశారనడానికి ఎలాంటి ఆధారాలు లేవన్నారు.పరికరాల కొనుగోలుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, అలాంటప్పుడు అనుచిత లబ్ధి పొందే ప్రశ్నే ఉత్పన్నం కాదని న్యాయవాది వాదించారు. ఏబీవీ కుమారుడికి చెందిన 'ఆకాశ్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్' సంస్థకు టెండర్ దక్కించుకున్న ఇజ్రాయెల్ సంస్థతో ఎలాంటి అనుబంధం లేదని, ఈ విషయాన్ని ఇజ్రాయెల్ కంపెనీయే స్పష్టం చేసిందని కోర్టు దృష్టికి తెచ్చారు. పిటిషనర్ చర్యల వల్ల ప్రభుత్వానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని, అంతిమంగా ఆ టెండర్‌ను అప్పటి డీజీపీ రద్దు చేశారని తెలిపారు. ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లు ఈ కేసులో వర్తించవని, కావున కేసును కొట్టివేయాలని కోరారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి, ఏబీ వెంకటేశ్వరరావుపై నమోదైన కేసును, చార్జిషీట్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చారు.

## రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వంపై పిటిషన్ కొట్టివేత

**అలహాబాద్ హైకోర్టులో రాహుల్‌కు ఊరట: రాహుల్ పౌరసత్వంపై ఆధారాలు లేవన్న కోర్టు**

**పిటిషనర్‌కు చుక్కెదురు, పిటిషన్ కొట్టివేత: ఎంపీగా రాహుల్ కొనసాగింపునకు అడ్డంకి లేదని స్పష్టీకరణ**

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు బుధవారం కొట్టివేసింది. గతంలో నమోదైన పరువునష్టం కేసులో శిక్ష పడటం, ఆయన పౌరసత్వానికి సంబంధించి అపరిష్కృతంగా ఉన్న ప్రశ్నలను కారణంగా చూపుతూ ఈ పిటిషన్ దాఖలైంది. అయితే, పిటిషనర్ వాదనలను తోసిపుచ్చిన న్యాయస్థానం రాహు ల్ గాంధీకి అనుకూలంగా కీలక వ్యాఖ్యలు చేసింది.రాహుల్ గాంధీ పౌరసత్వం ఆధారంగా ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసేందుకు ఎలాంటి బలమైన, అధికారిక ఆధారాలను పిటిషనర్ కోర్టు ముందుంచలేదని ధర్మా సనం స్పష్టం చేసింది. "ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసేంతటి స్పష్టమైన ఆధారాలేవీ మా ముందు ఉంచలేదు" అని కోర్టు వ్యాఖ్యాని ంచింది. అంతేకాకుండా, రాహుల్ గాంధీ పార్లమెంటరీ కార్యకలాపాల్లో పాల్గొనకుండా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్దిష్ట



నిర్ణయం తీసుకోలేదని కూడా హైకోర్టు ప్రస్తావించింది.ఈ విచారణ సందర్భంగా రాహుల్ గాంధీ పౌరసత్వానికి సంబంధించిన అంశాన్ని ముగించడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కాలపరిమితి నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ చేయలేదని డిప్యూటీ సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు. ఇక పరువునష్టం కేసుకు సంబంధించిన శిక్షపై సుప్రీంకోర్టు ఇప్పటికే స్టే విధించిందని, అందువల్ల, రాహుల్ గాంధీ పదవిలో కొనసాగే అర్హతను సవాలు చేస్తూ (కో వారంటో రిట్) దాఖలు చేసిన పిటిషన్‌కు బలం చేకూరదని న్యాయస్థానం అభిప్రాయపడింది. "అనర్హతకు సంబంధించిన ఆరోపణలపై ఇప్పటికే ఉన్నత న్యాయస్థానం రక్షణ కల్పించిన నేపథ్యంలో ఈ కోర్టు అలాంటి ఉపశమనంపై విచారణ చేపట్టదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది.శిక్షకు సంబంధించిన ప్రధాన అభ్యర్థనను పిటిషనర్ స్వచ్ఛందంగా ఉపసంహ రించుకున్నారని, అందుకే ఆ పిటిషన్ భాగాన్ని "విచారణకు పట్టుబట్టడం లేదు" (నాట్ ప్రెస్డ్)గా పరిగణించి కొట్టివేస్తున్నట్లు కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తుల వల్ల ఎలాంటి స్పష్టమైన ఫలితం రాలేదని కోర్టు గమనించింది. అయితే, ఇప్పటికే చేసిన చట్టబద్ధమైన విజ్ఞప్తి ఏదైనా ఉంటే, దానిని సంబంధిత అధికారం చట్ట ప్రకారం పరిశీలించవచ్చని స్పష్టం చేసింది.

# ఎస్.ఎస్.సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు



బాపట్ల,మే 08 ( రాయల్ జర్నలిజం)బాపట్ల జిల్లాలో ఎస్ ఎస్ సి పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను మరియు ఒకేషనల్ పరీక్షల ను పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.జిల్లాలోఎస్ ఎస్ సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12.45 నిమిషాల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలను 19 సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్షకు 3202 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ( ఒకేషనల్ ) ఈనెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పదో తరగతి( ఒకేషనల్ ) పరీక్షలను 7 సెంటర్లలో నిర్వహిస్తు న్నట్లు, ఈ పరీక్షకు 873 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ (ఒకేషనల్ ) పరీక్షలను 3 సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు, 1184 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలు ఈనెల 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని, పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండేటట్లు చూడాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపింగ్ జరగకుండా అన్ని పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్న పత్రాలను జాగ్రత్తపరచడంలో గాని, పరీక్షా తేదీలలో వాటిని పరీక్షా కేంద్రాలకు పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాల న్నారు. విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే కేంద్రాలకు ఆర్టీసీ అధికారులు బస్సులను అందు బాటులో ఉంచాల న్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయడంతో పాటు ఏఎన్ఎం లను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్తు ఉండేటట్లు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. విద్యార్థులకు త్రాగేందుకు మంచినీరు అందుబాటులో ఉంచి పరిసరాలు శుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# భారత రెడ్ క్రాస్ సర్వ సభ్య సమావేశానికి నారాయణ భట్టు



బాపట్ల,మే 08 ( రాయల్ జర్నలిజం) ఢిల్లీలో ఈ నెల 13,14 తేదీల్లో జాతీయ రెడ్ క్రాస్ సమావేశాలు జరగనున్నాయి.రెడ్ క్రాస్ సర్వ సభ్య సమావేశానికి బాపట్ల జిల్లా నుంచి ప్రతినిధిగా నారాయణ భట్టు కు ఆహ్వానం అందింది.కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖా మాత్యులు జాతీయ రెడ్ క్రాస్ చైర్మన్ జె.పి.నడ్డా ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాల లో భారత రాష్ట్ర పతి, రెడ్ క్రాస్ జాతీయ అధ్యక్షులు మతి ద్రౌపది ముర్ము విశిష్ట అతిథిగా పాల్గొని జాతీయ రెడ్ క్రాస్ దిశా నిర్దేశం చేస్తారు. అన్ని రాష్ట్రాల నుంచి ఎంపిక చేయబడిన సీనియర్ ప్రతినిధులు ఈ విస్తృత కార్యాచరణలో భాగస్వామ్యం వహిస్తారు. ఈ బృహత్తర కార్యక్రమలో బాపట్లజిల్లా కూడా ప్రాతినిధ్యాన్ని పొందటం ద్వారా సేవాక్షేత్ర విస్తరణ కు అవకాశం వుంటుందని చైర్మన్ నారాయణ భట్టు తెలిపారు.

# బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ కళాశాల వార్షికోత్సవం వేడుకలు



బాపట్ల,మే 08 ( రాయల్ జర్నలిజం) బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ 'కళాశాల వార్షికోత్సవం' ను మే 8, 2025 న కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలకు, విజయోత్సవాలకు మరియు వ్యవసాయ విద్యలో కళాశాల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచాయి.ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి డా. ఆర్ శారద జయలక్ష్మి దేవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ విద్యార్థుల విద్యార్థులకు విలువైన సందేశాన్ని అందించారు. ఆమె మాట్లాడుతూ ఈ ప్రసిద్ధ కళాశాల అనేకమంది వ్యవసాయ నిపుణులను మన రాష్ట్రానికి అందించింది అన్నారు.విశిష్ట అతిథిగా హాజరైన డా. తార సత్యవతి, డైరెక్టర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్, హైదరాబాద్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను పెంపొందించాలని పేర్కొన్నారు.డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు, డీన్ ఆఫ్ అగ్రికల్చర్, ANGRAU ప్రసంగిస్తూ వ్యవసాయ విద్యారంగంలో నూతన అవకాశాలను వివరించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా డా. జి.రామచంద్రరావు, Registrar. ANGRAU మరియు డాక్టర్ ఏ.వి.రమణ, డీన్ ఆఫ్ పీ.జీ. స్టడీస్, ANGRAU హాజరయ్యారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రసూన రాణి బోధన, పరిశోధన మరియు విస్తరణలో గత సంవత్సరం కళాశాల సాధించిన పురోగతి 'వార్షిక నివేదిక'ను ప్రజెంట్ చేశారు.తరువాత ఏప్రిల్ 17 నుండి ఏప్రిల్ 30, 2025 వరకు జరిగిన సాహిత్య, క్రీడా మరియు సాంస్కృతిక పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే అకడమిక్ మెరిట్ ఆధారంగా ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు అవార్డులు అందజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం వందన సమర్పణ తో ముగిసినది.




# సామాజిక మాధ్యమాలలో వదంతులు వ్యాపింప చేస్తే కఠిన చర్యలు



బాపట్ల,మే 08 ( రాయల్ జర్నలిజం) సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత రెచ్చగొట్టే వదంతులను వ్యాపింప చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఉన్న సోషల్ మీడియా, సైబర్ సెల్ విభాగాలను, డీపీఓ లోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు.జిల్లా ఎస్పీ సోషల్ మీడియా, సైబర్ సెల్ విభాగాలను పరిశీలించారు. రెచ్చగొట్టే విధంగా వార్తలను సోషల్ మీడియా వేదికగా వ్యాపింప చేసే వారిని వేగవంతంగా గుర్తించాలని సోషల్ మీడియా సెల్ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి సామాజిక మాధ్యమాన్ని/ గ్రూపులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. విద్వేష పూరిత మైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ చేసే వారిని గుర్తించి వారి పూర్తి స్థాయి వివరాలను సేకరించి సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ ద్వారా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీపీఓ లోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. డీపీఓలో పోలీస్ అధికారులకు మరియు సిబ్బంది యొక్క జీతభత్యాలు, టిఏలు, ఇంక్రిమెంట్ లు, ప్రమోషన్లు మొదలైన ఫైల్స్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. సర్వీస్ బుక్కులు ఇతర అన్ని రకాల రిజిస్టర్స్ ని అప్ టు డేట్ గా ఉంచాలన్నారు. పోలీసు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇతర శాఖలకు సంబంధించిన లిస్టులను త్వరితగతిన పంపించాలన్నారు. పోలీస్ సిబ్బందికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సోషల్ మీడియా మాధ్యమాలపై సైబర్ సెల్, సోషల్ మీడియా పోలీసులతో నిరంతర నిఘా ఉంచామన్నారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వదంతులు వ్యాపింప చేసినా, ఆడియో, వీడియోల రూపంలో సందేశాలను పోస్ట్ చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా అని నిర్ధారణ చేసుకున్న తర్వాత మాత్రమే పోస్ట్ చేయాలని సూచించారు. ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్ట్ చేస్తే సంబంధిత గ్రూప్ అడ్మిన్, నిర్వాహకులు వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. లేనియెడల గ్రూప్ అడ్మిన్లు, నిర్వాహకులు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ జయ కుమార్, ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.




# వ్యవసాయ యంత్ర పరికరాలు రైతులకు పంపిణీ

**జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించిన మూడు మండలాలు జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు కు చెందిన 131 మంది రైతులకు తైవాన్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, లెవెలింగ్ బ్లేడ్లు తదితర యంత్ర సామాగ్రిని జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని రైతులకు సబ్సిడీపై ఇవ్వటం చాలా ఉపయోగకరమని, ఇందులో భాగంగా నియోజకవర్గంలోని 131 మంది రైతులకు 19.5 లక్షల రూపాయల సబ్సిడీతో వివిధ యంత్ర పరికరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.రైతు సంఘాలకు 80% సబ్సిడీతో డ్రోన్ సరఫరా చేస్తారని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కింద 14000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు మొత్తం కలిపి 20 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వాటికి సంబంధించిన మార్గదర్శకాలు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వివరాలు పరిశీలించిన తర్వాత నగదు జమ చేయడం జరుగుతుందని తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు,కాచవరం కాలువ మాజీ చైర్మన్ యానాల గోపి, నంబూరి శ్రీనివాసరావు, వేదాద్రి సర్పంచి పేరయ్య, మాజీ సర్పంచి జగజీవన్, జగ్గయ్యపేట వ్యవసాయ శాఖ ఏడిఏ భవాని, మూడు మండలాల వ్యవసాయ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవం

## బాపట్ల అడిషనల్ ఎస్పీ టి. పి .విఠలేశ్వర్



బాపట్ల,మే 08 ( రాయల్ జర్నలిజం)పిల్లలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీరుస్తూ వారు ఉన్నత శిఖరాలకి చేరుకోవడానికి అహర్నిశలు శ్రమించే తల్లిదండ్రులే పిల్లలకు ప్రత్యక్ష దైవం అని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఆహ్లాదకరాన్ని ఇచ్చే ఫోక్ ,వెస్టన్, బాంగ్రా, వంటి ముత్యాల పై శిక్షణ, యోగా , ధ్యానం, పాఠశాలల్లో చదువును సులభంగా చదవడానికి అవలంబించవలసిన మెలకువల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ శిబిరంలో నిర్వహించి తల్లిదండ్రుల అవగాహన సదస్సులో నేటితరం పిల్లల పై తీసుకోవలసిన జాగ్రత్తలు విధి విధానాలపై చర్చ కార్యక్రమం జరిగింది... ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బాపట్ల పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ లో జ్ఞాపకాలు మరియు సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల భక్తి భావనను కలిగి ఉండాలని వారికి మించిన దైవం మరొకటి లేదని వారి తర్వాత గురువులను దైవంగా భావించాలని తద్వారా వారి ఆశీస్సులతో ఉన్నత స్థితికి చేరుకుంటారని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కరాటే శిక్షకులు యర్రా నాగేశ్వరరావు,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ,వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల అగ్రగామి



బాపట్ల,మే 08 ( రాయల్ జర్నలిజం) రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బాపట్లలో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను అగ్రగామిగా నిలిపినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ కలెక్టర్ జె వెంకట మురళి కి అవార్డు, పతకాన్ని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. గురువారం ఏపీ రాజభవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి అవార్డును అందుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో బాపట్ల జిల్లాలో 1,200 మందిని రెడ్ క్రాస్ సభ్యులుగా చేర్పించారు. జిల్లాకు రూ.12 లక్షలు సొమ్మును సభ్యత్వ నమోదుతో రెడ్ క్రాస్ సంస్థకు ఆర్థిక వనరులను పెంచారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కృష్ణానది వరద విపత్తు సమయంలోనూ బాపట్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ హాని జరగకుండా ముందస్తు ప్రణాళికతో జాగ్రత్త చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. ఆ సమయంలో ప్రజలకు విశేషంగా సేవలందించినందుకు జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్త వంతెన.. రెండు రాష్ట్రాలతో అనుసంధానం.. ఆ ప్రాంత వాసులకు పండగే.!



హైదరాబాద్: తెలంగాణలో కృష్ణా నదిపై మరో వంతెన నిర్మితమవుతోంది. తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ నారాయణపేట జిల్లాలో ఈ వంతెన నిర్మాణం జరుగుతోంది. నారాయణపేట జిల్లా వాసునగర్.. కర్ణాటక శక్తి నగర్ మధ్య ఈ కొత్త వంతెన నిర్మాణం జరుగుతోంది. మూడేళ్ల కిందట వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. ఏడాదిలోగా పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు శ్రమిస్తున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో రవాణా, వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలు మెరుగవుతాయి.తెలంగాణ - కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ కృష్ణా నది మీద మరో వంతెన నిర్మాణమవుతోంది. తెలంగాణలోని నారాయణపేట జిల్లా కృష్ణా మండలంలోని వాసునగర్.. కర్ణాటకలోని శక్తినగర్ మధ్య కృష్ణా నదిపై వంతెనను నిర్మిస్తున్నారు. అయితే ఈ మార్గంలో కృష్ణా నదిపై ఇప్పటికే వంతెన ఉంది. 167వ జాతీయ రహదారిపై ఉన్న వంతెన మీదుగానే రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు జరుగుతున్నాయి. ఈ పాత వంతెనను నిజాం కాలంలో నిర్మించారు. దశాబ్దాల కింద నిర్మించిన ఈ పాత వంతెననే ఇప్పటికీ ఆ ప్రాంతవాసులు ప్రజా రవాణా, వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు. అయితే ఈ పాత వంతెన శిథిలావస్థకు చేరుకోవటంతో ఐదేళ్ల కిందట మరమ్మత్తులు చేశారు. కర్ణాటక ప్రభుత్వం మరమ్మత్తులు చేపట్టింది.అయితే ఈ పాత వంతెనకు ప్రత్యామ్నాయంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కృష్ణా నది మీద మరో వంతెనను నిర్మించాలని నిర్ణయించింది. ఈ కొత్త వంతెన నిర్మాణం కర్ణాటక ప్రభుత్వ పర్యవేక్షణలో జరుగుతోంది. రూ.150 కోట్ల వ్యయంతో 760 మీటర్ల పొడవుతో కొత్త వంతెనను నిర్మిస్తున్నారు. ఈ కొత్త వంతెన పనులు మూడేళ్ల క్రితం ప్రారంభించారు. మరో ఏడాదిలోగా ఈ పనులు పూర్తి చేసి కొత్త వంతెనను అందుబాటులోకి తేవాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ప్రయత్నిస్తున్నారు.కొత్త వంతెన అందుబాటులోకి వస్తే తెలంగాణ - కర్ణాటక రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం మరింత మెరుగవుతుంది. అలాగే వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు కూడా మరింత పెరుగుతాయి. దీంతో వీలైనంత త్వరగా వంతెన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.మరోవైపు నారాయణపేట జిల్లా కృష్ణా గ్రామాన్ని మినీ ఇండియాగా చెప్తుంటారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేర్వేరు కులాలు, మతాల వారు నివశిస్తూ ఉండటం, వివిధ రకాల అలవాట్లు, సంస్కృతి, వేషధారణలు కనిపిస్తూ ఉండటంతో ఈ ప్రాంతాన్ని మినీ ఇండియాగా అభివర్ణిస్తారు. ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతదేశం వరకూ తమ వ్యాపారం కోసం బ్రిటీష్ హయాంలో కృష్ణానదిపై వంతెన నిర్మించారు. అలాగే రైలు సౌకర్యం ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్ కూడా కృష్ణా నది సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ రైల్వేస్టేషన్‌లో పనిచేసేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రైల్వే ఉద్యోగులు ఇక్కడకు రావటం.. ఇక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకోవడం, రిటైర్‌మెంట్ తర్వాత కూడా వారు ఇక్కడే ఉండిపోవటంతో విభిన్న సంస్కృతులు ఇక్కడ కనిపిస్తాయి.

# ప్రతీ నెల ఒకటవ తేదీనే జీతాలు.. మంత్రి సీతక్క..



హైదరాబాద్: ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ జీతాలు సకాలంలో చెల్లిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఖాళీ పోస్టుల భర్తీకి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుందామని ఆమె సూచించారు. ఉపాధి హామీ ఉద్యోగుల జీతాలు విడుదల చేసినందుకు, అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించినందుకు మంత్రి సీతక్కను పలువురు సన్మానించారు.ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతి నెల మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అన్ని శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని.. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. బుధవారం సచివాలయంలో అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గిరిజన పాఠశాలల ఉపాధ్యాయులు మంత్రి సీతక్కను కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన రెండవ రోజు నుంచే ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, చర్చల ద్వారా వాటిని పరిష్కరించుకుందామని ఆమె సూచించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయి వరకు అమలు కావాలంటే అందరూ కలిసి పనిచేయాలని.. డెడ్‌లైన్‌లు పెట్టవద్దని ఆమె ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర ఉద్యోగుల జీతాలను విడుదల చేయించినందుకు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న నేతృత్వంలో పలువురు మంత్రి సీతక్కను సన్మానించారు. అంగన్‌వాడీ సిబ్బందికి సెలవులు మంజూరు చేసినందుకు, మినీ అంగన్‌వాడీ టీచర్లకు పదోన్నతులు కల్పించినందుకు టీచర్లు, హెల్పర్లు కూడా ఆమెను సత్కరించారు.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తుందని.. వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ఈ చర్యలు తెలియజేస్తున్నాయి. ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి సహకరించి, ప్రజాసేవలో తమవంతు పాత్ర పోషించాలని మంత్రి సీతక్క కోరారు.ఇదిలా ఉండగా.. గిరిజన గురుకులాలు అట్టడుగు వర్గాలకు విద్యాజ్యోతులుగా వెలుగొందాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన పరీక్షల్లో గురుకులాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో, గిరిజన గురుకులాల సొసైటీ ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును గెలుచుకుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క.. మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన కార్యదర్శి సీతాలక్ష్మి.. ఇతర అధికారులను అభినందించారు.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గిరిజన గురుకులాలు అద్భుత ఫలితాలు సాధించడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో గురుకులాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె కొనియాడారు. ఈ గురుకులాల ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో మంచి స్థానానికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వం గురుకులాల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

# పేరుకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు.. చదువు చెప్పకుండా ఇదేం పని..



హైదరాబాద్: కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు నకిలీ విత్తనాలు అమ్ముతూ రైతులను మోసం చేశాడు. పోలీసుల దాడిలో 12 లక్షల విలువైన నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. ఉపాధ్యాయుడిగా ఉండి ఇలాంటి మోసానికి పాల్పడటంతో ఆ గ్రామ వాసులు ఆశ్చర్యానికి గురయ్యారు. సమాజంలో ఉపాధ్యాయుడి స్థానం ఎంతో ఉన్నతమైనది. వారు కేవలం పాఠాలు చెప్పే గురువులు మాత్రమే కాదు, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన వ్యక్తులు. ఇలాంటి చర్యల వల్ల ఉపాధ్యాయ వృత్తికే అవమానం జరుగుతుంది.పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువు సమాజంలో అత్యంత గౌరవనీయమైన వ్యక్తి. తల్లిదండ్రుల తర్వాత పిల్లలకు సరైన మార్గనిర్దేశనం చేసేది ఉపాధ్యాయుడే. అలాంటి ఒక ఉపాధ్యాయుడు తన వృత్తికి విరుద్ధంగా, స్వార్థపూరితమైన చర్యకు పాల్పడటం అత్యంత బాధాకరం. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు నకిలీ విత్తనాలు అమ్ముతూ రైతులను మోసం చేయడం సభ్యసమాజం తలదించుకునే విషయం.విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు అడ్డదారులు తొక్కి సొమ్ము సంపాదించాలని చూడటం అతని కర్తవ్యానికే కళంకం తెచ్చే చర్య. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుబ్బారావు అనే వ్యక్తి సైడ్ బిజినెస్‌గా విత్తనాల వ్యాపారం చేస్తూ.. అమాయక రైతులను నమ్మించి నకిలీ విత్తనాలు అమ్ముడతున్నాడు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు సుబ్బారావు ఇంటిపై .. దుకాణంపై దాడి చేసి దాదాపు 12 లక్షల రూపాయల విలువైన నాలుగు క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. దీనిలో ఉపాధ్యాయుడితో పాటు.. మరో నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.రైతులవి రెక్కాడితే కాని డొక్కాడని బతుకులు. దేశానికి అన్నం పెట్టే రైతులను మోసం చేయాలని ఎలా అనిపించిందో ఆ ఉపాధ్యాయుడికే తెలియాలి. నకిలీ విత్తనాలు కొని నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతం. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు దళారుల మోసాలు, ఇప్పుడు విద్యావంతుడైన ఉపాధ్యాయుడే మోసగాడిగా మారితే రైతులు ఎవరిని నమ్మాలి?ఉపాధ్యాయుడు తన విద్యార్థులకు నిజాయితీగా ఉండాలని, కష్టపడి పనిచేయాలని బోధిస్తాడు. కానీ.. ఆచరణలో మాత్రం స్వయంగా మోసానికి పాల్పడటం ఎంతవరకు సమంజసం..? సమాజంలో ఉపాధ్యాయుడి స్థానం ఎంతో ఉన్నతమైనది. వారు కేవలం పాఠాలు చెప్పే గురువులు మాత్రమే కాదు, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన వ్యక్తులు. ఇలాంటి చర్యల వల్ల ఉపాధ్యాయ వృత్తికే అవమానం జరుగుతుంది. ప్రభుత్వం ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇదిలా ఉండగా.. ఆసిఫాబాద్ జిల్లాలో రైతులను మోసం చేసేలా నిషేధిత లేదా నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే హెచ్చరించారు. ఇటీవల కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు .. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో కలిసి విత్తనాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు రాబోయే వానాకాలం సీజన్‌కు సన్నద్ధమవుతున్నారని, జిల్లాలో దాదాపు 70 శాతం మంది పత్తిని సాగు చేస్తారని తెలిపారు. రైతుల కష్టార్జితాన్ని దోపిడీ చేసే ఎటువంటి చర్యలను ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు.నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని, వారి జీవితాలు దుర్భరంగా మారతాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాల విక్ర యదారులు నిజాయితీగా వ్యాపారం చేయాలని, రైతులకు నాణ్య మైన విత్తనాలు మాత్రమే సరఫరా చేయాలని ఆయన సూచిం చారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప రమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమా వేశంలో రైతుల ప్రయోజనాలను కాపాడటానికి జిల్లా యంత్రా ంగం దృఢ సంకల్పంతో ఉందని అధికారులు స్పష్టం చేశారు.

# తెలంగాణ సరిహద్దులో పేలిన ల్యాండ్‌మైన్.. అక్కడికక్కడే ముగ్గురు పోలీసులు మృతి..



హైదరాబాద్: ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లో మావోయిస్టులు జరిపిన ల్యాండ్‌మైన్ దాడిలో ముగ్గురు పోలీసులు మృతి చెందారు. ములుగు జిల్లా వాజేడు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మావోయిస్టులు వ్యూహాత్మకంగా పోలీసులను మందుపాతర వద్దకు రప్పించి పేల్చారు. ఈ దాడితో పోలీసు శాఖలో విషాదం నెలకొంది. ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు అధికంగా ఉన్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచిన్స్తున్నారు.ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లో ల్యాండ్‌మైన్ పేలింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు పోలీసులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ములుగు జిల్లా వాజేడు ప్రాంతంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని తెలియడంతో పోలీసులు ఆ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు.పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా.. మావోయిస్టులు వ్యూహాత్మకంగా వారిని ఒక మందుపాతర ఉన్న ప్రదేశానికి వచ్చేలా చేశారు. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకోగానే.. మావోయిస్టులు ఒక్కసారిగా ల్యాండ్‌మైన్‌ను పేల్చారు. ఈ శక్తివంతమైన పేలుడు ధాటికి ముగ్గురు పోలీసులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది.ఈ దాడి జరిగిన వెంటనే.. ఉన్నతాధికారులు అదనపు బలగాలను సంఘటనా స్థలానికి తరలించారు. ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. మృతి చెందిన పోలీసుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో పోలీసు శాఖలో తీవ్ర విషాదం నెలకొంది. మావోయిస్టుల ఈ దుశ్చర్యను పలువురు ఖండిస్తున్నారు.గత కొంతకాలంగా ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు అధికంగా ఉన్నట్లు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అమాయక పోలీసులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం మావోయిస్టుల పిరికిపంద చర్య అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై తెలంగాణ , ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఉన్నత పోలీసు అధికారులు సమావేశమై తదుపరి చర్యలపై చర్చిస్తున్నారు.గత కొన్ని గంటల క్రితమే తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లోని కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కర్రె గుట్టల వద్ద భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో దాదాపు 22 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బలగాలు, మావోయిస్టుల మధ్య ఇంకా ఎదురుకాల్పులు జరుగుతూనే ఉన్నాయి. ఆ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుండగా.. తాజాగా వాజేడు మండలంలోని అడువుల్లో మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మృతి చెందారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# మల్లన్న ఆలయంలో మహాసత్రం.. రూ.17 కోట్లతో.. 100 గదుల నిర్మాణం..



హైదరాబాద్: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో భక్తుల కోసం 100 గదుల సత్రం నిర్మాణం చేపట్టనున్నారు. ఆలయ నిధులు.. దాతల సహకారంతో రూ. 17 కోట్ల అంచనా వ్యయంతో ఈ సత్రాన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే 50 గదుల ధర్మశాల నిర్మాణంలో ఉండగా.. కొత్త సత్రంతో భక్తుల వసతి కష్టాలు తీరనున్నాయి. మొదటి దశలో 20 కాటేజీలు నిర్మించి, మిగిలినవి దాతల సహకారంతో పూర్తి చేయాలని యోచిస్తున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 100 గదుల నూతన సత్రం నిర్మాణానికి ఆలయ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే 50 గదుల ధర్మశాల నిర్మాణం కొనసాగుతుండగా.. ఈ నూతన సత్రం ఆలయ నిధులు, దాతల సహకారంతో నిర్మించనున్నారు. విద్యుత్ ఉపకేంద్రం పక్కన ఉన్న స్థలంలో భూమి అడుగుభాగంతో పాటు ఐదు అంతస్తుల్లో ఈ సత్రాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. మొదటి దశలో ఆలయ నిధుల నుండి రూ. 5 కోట్లతో మొదటి అంతస్తులో 20 కాటేజీలను నిర్మించి.. ఆ తర్వాత మిగిలిన 80 కాటేజీలను పూర్తిగా దాతల సహకారంతో నిర్మించాలని యోచిస్తున్నారు.ఈ 100 కాటేజీల సత్రం నిర్మాణం కోసం సుమారు రూ. 17 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయగా.. ఒక్కో అంతస్తులో 20 కాటేజీల చొప్పున ప్రణాళిక రూపొందించారు. ప్రతి కాటేజీలో ఒక పడక గది, హాలు, రెండు స్నానాల గదులు.. ఒక చిన్న వంటగది ఉండేలా డిజైన్ చేస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తిగా 'దాతల పథకం' కింద చేపట్టనున్నారు. ఒక్కో కాటేజీ నిర్మాణానికి దాతల నుండి ఒకేసారి రూ. 15 లక్షలు విరాళంగా స్వీకరించి పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆలయం వద్ద దాతలు నిర్మించిన 116 కాటేజీలు ఉన్నప్పటికీ.. ఏటా పెరుగుతున్న భక్తుల రద్దీ కారణంగా అవి సరిపోవడం లేదు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సమయంలో లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో వసతి కొరత తీవ్రంగా ఉంటుంది.50 గదుల ధర్మశాలతో పాటు ఈ 100 గదుల సత్రం పూర్తయితే, కొమురవెల్లికి వచ్చే భక్తులకు వసతి సమస్యలు చాలా వరకు తీరనున్నాయి. వివిధ రాష్ట్రాల నుండి ఏటా సుమారు 25 లక్షల మంది భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. బ్రహ్మోత్సవాల సమయంలో అయితే ఈ సంఖ్య మరింతగా పెరుగుతుంది. సరైన వసతి లేక చాలా మంది భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. నూతన సత్రం అందుబాటులోకి వస్తే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుంది. దాతల సహకారంతో నిర్మించే ఈ కాటేజీలను, విరాళం ఇచ్చిన దాతలు ఏడాదిలో ఒకటి లేదా రెండు వారాలు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారు. దాతల సహకారంతో ఈ బృహత్తర నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందని ఆలయ ఈఓ అన్నపూర్ణ తెలిపారు.

# మిస్ వరల్డ్ అందగత్తెల భద్రత కోసం ఆపరేషన్ మంకీస్..అక్కడున్న కోతుల తరలింపు!



హైదరాబాద్: మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ రాష్ట్రమంతా ముస్తాబవుతుంది.. వివిధ దేశాల నుండి తెలంగాణకు వచ్చే సుందరీమణులు రాష్ట్రంలోని ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనకు ఇప్పటికే రూట్ మ్యాప్ రెడీ అయింది.. అందులో భాగంగానే 14వ తేదీన వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పర్యటన ప్రదేశాల సందర్శనకు ప్లాన్ చేశారు.. వీటిలో యునెస్కో గుర్తింపుపొందిన ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయం, హనుమకొండ లోని వేయి స్తంభాల రుద్రేశ్వరాలయం, ఫోర్ట్ వరంగల్ సందర్శనకు సర్వం సిద్ధం చేస్తున్నారు.అయితే రామప్ప దేవాలయం వద్ద కోతుల బెడద విపరీతంగా ఉటుంది.. ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడే ఉన్న వానర సేనలు ప్రజలను ముప్ప తిప్పలు పెడుతున్నాయి. ఆయనాకి వచ్చిన భక్తుల చేతిలో తినుబండారాలు లాక్కొని వారిపై పడి గాయపరిచిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. అయితే మిస్ పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన విశ్వసుందరీమణుల ఇక్కడికి రానుడడంతో.. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తగు రక్షణ చర్యలు చేపడుతుంది.ముఖ్యంగా కోతుల బెడద నుండి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందేలో భాగంగానే ఆపరేషన్ మంకీస్ పేరుతో రామప్ప పరిసరాల్లో సంచరిస్తున్న కోతులను వలవేసి పట్టుకొని వాటిని ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే 200లకు పైగా కోతులను పట్టుకొని బోన్ లలో తీసుకెళ్లి ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో వదిలేశారు.మరోవైపు తెలంగాణలోని ప్రసిద్ధ ఆలయాలను సందర్శించేందుకు వస్తున్న సుందరిమణులకు పర్యటన అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి ఇష్టమైన వంటకాలతో ప్రత్యేక మెనూను సిద్ధం చేస్తున్నారు. వారిపై చిన్న గీత కూడా పడకుండా కొనసాగుతున్న ఆపరేషన్ మంకీస్‌ను.. రామప్ప ఆలయాని వచ్చిన ప్రతి ఒక్కరిని ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు. వీటిని సురక్షితంగా అక్కడి నుంచి తీసుకెళ్లి దట్టమైన అటవీ ప్రాంతాల్లో వదిలేస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై కల్నల్ సోఫియా ఖురేషి తల్లి ఏమన్నారో తెలుసా?



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ క్షిపణి దాడులు చేసింది. ఈ ఆపరేషన్‌లో కల్నల్ సోఫియా ఖురేషిపై ప్రశంసల వర్షం కురిసింది. తాజాగా ఆమెకు కుటుంబ సభ్యులు ఈ ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. ఇటీవలి పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు ఈ ఆపరేషన్ న్యాయం చేసిందని కల్నల్ ఖురేషి తల్లి హలీమా ఖురేషి మాట్లాడుతూ.. “మా సోదరీమణులు, తల్లుల సిందూర్లకు మేము ప్రతీకారం తీర్చుకున్నాం. ఇది మా కుటుంబానికి, మొత్తం దేశానికి చాలా గర్వకారణమైన క్షణం” అని అన్నారు. భారత సైన్యంలో పనిచేసిన తన తండ్రి, తాత స్ఫూర్తితో సాయుధ దళాలలో సేవ చేయాలని సోఫియా చాలా కాలంగా కోరుకునేదని ఆమె గుర్తు చేసుకున్నారు.“చిన్నప్పుడు, ఆమె పెద్దయ్యాక సైన్యంలో చేరతానని చెప్పేది” అని ఆమె అన్నారు. కల్నల్ ఖురేషి తండ్రి తాజ్ మొహమ్మద్ ఖురేషి మాట్లాడుతూ.. “మేము చాలా గర్వపడుతున్నాం. మా కూతురు మన దేశం కోసం గొప్ప పని చేసింది. పాకిస్తాన్ నాశనం కావాలి, నా తాత, నా తండ్రి, నేను అందరం సైన్యంలో ఉన్నాం, ఇప్పుడు ఆమె కూడా అదే దారిలో ఉంది..” అని అన్నారు. ఆమె సోదరుడు మహమ్మద్ సంజయ్ ఖురేషి కూడా ఇలాంటి భావాలను వ్యక్తం చేస్తూ.. దేశం ఈ క్షణం కోసం చాలా కాలంగా ఎదురుచూస్తోందని అన్నారు. “ఈ రకమైన ప్రతిస్పందన కోసం మేం చాలా కాలంగా ఎదురుచూస్తున్నాం. ఇంత ముఖ్యమైన ఆపరేషన్ గురించి దేశానికి వివరించేది తమ కుటుంబ సభ్యుడే అని మేము ఎప్పుడూ ఊహించలేదు. ఇది మాకు గర్వకారణమైన క్షణం” అని ఆయన అన్నారు.

పహల్గామ్ బాధితులకు న్యాయం

పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకున్న ఆపరేషన్ సిందూర్ గురించి కల్నల్ సోఫియా ఖురేషి, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ బుధవారం న్యూఢిల్లీలో మీడియాకు వివరించారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో నేపాలీ జాతీయుడితో సహా 26 మంది ప్రాణాలు కోల్పోయిన బాధితులకు న్యాయం అందించే లక్ష్యంతో ఈ దాడులు చేసినట్లు వారు వెల్లడించిన విషయం తెలిసిందే.

# అమృత్‌సర్‌లో హైఅలర్ట్.. పాక్ మిస్సైల్‌ను గాల్లోనే ధ్వంసం చేసిన భారత్



న్యూఢిల్లీ : పంజాబ్ అమృత్‌సర్‌లో హైఅలర్ట్ కొనసాగుతోంది. అమృత్‌సర్ పరిసరాల్లో మిస్సైల్ శకలాలు లభ్యం కావటం ఇప్పుడు కలకలం రేపుతోంది. అమృత్‌సర్‌పై మిస్సైల్ దాడికి పాక్ ప్రయత్నించినట్టుగా సమాచారం. కానీ, భారత బలగాలు పాక్ చర్యలను తిప్పికొట్టాయి. పాక్ ప్రయోగించిన మిస్సైల్‌ను గాల్లోనే ధ్వంసం చేసింది భారతసైన్యం. యాంటీ మిస్సైల్ వ్యవస్థ ద్వారా పాక్ దుశ్చర్యను భారత్ అడ్డుకుంది. ఈ క్రమంలోనే అమృత్‌సర్ పరిసరాల్లో కూలిపడిపోయిన మిస్సైల్ శకలాలను గుర్తించారు స్థానికులు.ఈ క్షిపణి ముక్కలు అమృత్‌సర్‌లోని మూడు గ్రామాల్లో పడి ఉన్నాయి. అమృత్‌సర్ గ్రామీణ ఎస్ఎస్‌పి మణీందర్ సింగ్ దీనిని ధృవీకరించారు. వెంటనే సైన్యానికి సమాచారం అందించారు. దాంతో ఒక సైనిక బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ఈ క్షిపణులను తమతో తీసుకెళ్లింది. దుధాల, జేతువాల్, పంధేర్ గ్రామాలలో క్షిపణి శకలాలు లభించాయి. ఈ క్రమంలోనే గురువారం రాత్రంతా అమృత్‌సర్‌ను చీకటి కమ్ముకుంది. మరోవైపు, పంజాబ్ పోలీసు అధికారులు, ఉద్యోగుల సెలవులు కూడా రద్దు చేశారు. భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతల నడుమ క్షణ క్షణం పూర్తి అప్రమత్తతో వ్యవహరిస్తోంది అధికార యంత్రాంగం .ఆపరేషన్ సిందూర్ తర్వాత పంజాబ్‌లోని అనేక ప్రాంతాలలో పేలుళ్లు సంభవించినట్లు, కొన్ని తెలియని పరికరాలు పడిపోయినట్లు నివేదికలు వచ్చాయి. బటిండాలోని అకాలియా గ్రామంలోని గోధుమ తోటలో మంగళవారం రాత్రి భారీ పేలుడు సంభవించిందని. ఒకరు మృతి చెందగా, ఐదు మంది గాయపడ్డారని వార్తలు వస్తున్నాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు. ఇక్కడ ఒక యుద్ధ విమానం కూలిపోయిందని కూడా చెబుతున్నారు. అయితే, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.మంగళవారం రాత్రి, తల్వారాలోని హాజీపూర్ బ్లాక్‌లోని ఘగ్వాల్ గ్రామంలోని ఒక ఇంటి ప్రాంగణంలో గీజర్ ఆకారంలో ఉన్న పరికరం పడిపోయింది. దాని నుండి అనేక వైర్లు బయటకు వచ్చాయి. అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో, ఘగ్వాల్ నివాసి అశోక్ కుమార్ ప్రాంగణంలో ఆకాశం నుండి ఒక గుర్తు తెలియని పరికరం పడిపోయింది. దాంతో ఆ ప్రాంతంలో భయాందోళన వాతావరణం నెలకొంది. ఆ వింత ఆకారంలో ఉన్న వస్తువు పడిపోయినప్పుడు పెద్ద శబ్దం వచ్చింది. అకస్మాత్తుగా వచ్చిన శబ్దం విని, అశోక్ కుటుంబ సభ్యులే కాకుండా, చుట్టుపక్కల ఇళ్లలోని వారు కూడా నిద్రలోంచి మేల్కొన్నారని చెప్పారు. వెంటనే హాజీపూర్ పోలీసులకు సమాచారం అందించారు. ఆ వస్తువుపై ఒక సీరియల్ నంబర్, దానిపై “టెస్ట్ పోర్ట్ సీకర్” అని ఇంగ్లీషులో రాసి ఉందని చెప్పారు.

# ఒక వైపు ఇండియా, మరో వైపు బలుచిస్థాన్.. పాపం పాకిస్థాన్! వాయించి వదిలిపెడుతున్నారుగా..



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌ను ఇండియా చావు దెబ్బకొట్టింది. ఊహించని ఈ దాడితో ఇప్పటికే పాకిస్థాన్ కన్నీళ్లు పెట్టుకుంటోంది. ఈ క్రమంలోనే గాయంపై కారు చల్లినట్లు, మూలిగే నక్కపై తాటిగాయ పడ్డట్టు.. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్‌కు పక్కలో బల్లెంలా మారింది. గురువారం బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని బోలాన్, కెచ్ ప్రాంతంలో జరిగిన రెండు వేర్వేరు దాడులకు బలూచ్ లిబరేషన్ ఆర్మీ బాధ్యత వహించింది. ఈ దాడిలో 14 మంది పాకిస్తాన్ ఆర్మీ సిబ్బంది మరణించారు. మొదటి దాడిలో బలూచ్ లిబరేషన్ ఆర్మీకి చెందిన స్పెషల్ టాక్టికల్ ఆపరేషన్స్ స్క్వాడ్ బోలాన్‌లోని మాచ్ లోని షోర్కాండ్ ప్రాంతంలో పాక్ సైనిక కాన్వాయ్‌పై రిమోట్-కంట్రోల్డ్ ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ దాడి చేసింది.శక్తివంతమైన పేలుళ్లలో వాహనంలో ప్రయాణిస్తున్న 12 మంది సైనికులు మరణించారు. వీరిలో స్పెషల్ ఆపరేషన్స్ కమాండర్ తారిఖ్ ఇమ్రాన్, సుబేదార్ ఉమర్ ఫరూక్ ఉన్నారు. ఈ పేలుడులో సైనిక వాహనం పూర్తిగా ధ్వంసమైంది. రెండవ సంఘటనలో బలూచ్ కార్యకర్తలు కెచ్‌లోని కులగ్ టిగ్రాన్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆర్మీకి చెందిన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. మధ్యాహ్నం 2:40 గంటలకు రిమోట్ కంట్రోల్డ్ ఇంప్రూవైజ్డ్ పేలుడు పరికరాన్ని పేల్చారు. ఈ దాడిలో ఇద్దరు పాక్ ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

బలూచిస్తాన్‌లో పాక్ సైన్యంపై దాడులు

కాగా పాకిస్థాన్‌లోని ఒక ప్రావిన్స్ అయిన బలూచిస్థాన్‌లో కొంతమంది వేర్పాటు వాదులు ఎప్పటి నుంచో బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలని పోరాటం చేస్తున్నారు. కానీ, పాకిస్థాన్ ఎప్పటికప్పుడు వారిని అణచివేస్తూ వస్తోంది. అయితే.. ఇప్పుడు పాకిస్థాన్ ఉగ్రవాదులు పెంచి పోషిస్తూ.. ఇండియాలో దాడులకు పాల్పడుతోంది. ఇటీవలె పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఏకంగా 26 మంది మరణించారు. దీంతో ఈ దాడిని సీరియస్‌గా తీసుకున్న భారత ప్రభుత్వం పాక్‌పై ప్రతీకారం తప్పదంటూ హెచ్చరించి.. తాజాగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్ర స్థావరాలను కుప్పకూల్చింది.ఈ దాడితో పాకిస్థాన్ అతలాకుతలమైంది. పాకిస్థాన్ ఆర్మీ ఫోకస్ మొత్తం ఇండియాపైనే పెట్టింది. ఇక ఇదే సందు అనుకొని.. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైనికులపై దాడులకు పాల్పడుతూ.. పాకిస్థాన్‌ను మరింత ఇబ్బంది పెడుతోంది. ఇలా ఒక వైపు ఇండియా, మరోవైపు బలూచిస్థాన్ దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ఈ దాడుల నుంచి పాక్ రక్షణ పొంది శాంతి కావాలంటే.. ఉగ్రవాదులకు మద్దతు ఇవ్వడం, ఆశ్రయం కల్పించడం మానేయాలి, అలాగే బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా ప్రకటించాలి.

# భూములిస్తాం కానీ...చంద్రబాబుకు అమరావతి రైతుల కండిషన్స్..!



అమరావతి: రాజధాని పనుల పునఃప్రారంభించిన చంద్రబాబు ప్రభుత్వం వాటిని వేగంగా పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తోంది. అదే సమయంలో మరో విడత అమరావతిలో భూసమీకరణకు సిద్ధమవుతోంది. ఈ ప్రక్రియను కూడా సమాంతరంగా కొనసాగిస్తోంది. ఇందుకోసం గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేస్తోంది. భూసమీరణపై రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటోంది. వారి అనుమానాలు నివృత్తి వచేసి భూముల్ని తీసుకునేందుకు చర్యలు ప్రారంభించింది.ఇందులో రైతులు మరో విడత తమ భూముల్ని రాజధాని అవసరాల కోసం ప్రభుత్వానికి ఇచ్చేందుకు అంగీకరిస్తున్నారు. ప్రభుత్వం రాజధానిలో చేపట్టే నిర్మాణాలు, పరిశ్రమలు, ఇతర అవసరాలకు భూములు ఇచ్చేందుకు తాము సిద్ధంగానే ఉన్నట్లు వారు తాజాగా పల్నాడు జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో పేర్కొన్నారు. అయితే ఇందుకు వారు కొన్ని కీలక షరతులు పెడుతున్నారు. వీటికి అంగీకరిస్తే తమ భూములిచ్చేందుకు సిద్ధమని స్పష్టం చేస్తున్నారు.తాజాగా పెదకూరపాడు నియోజకవర్గంలో దాదాపు 10 వేల ఎకరాల భూసమీకరణ కోసం భూములు ఇచ్చే రైతుల్ని పిలిపించి గ్రామసభ ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న రైతులు ప్రభుత్వం ముందు కొన్ని షరతులు పెట్టారు. ఇందులో ప్రధానంగా రాజధానికి తాము ఇచ్చే 10 వేల ఎకరాల భూముల్లో ఏయే నిర్మాణాలు చేపడుతున్నారో ముందుగానే చెప్పాలని రైతులు కోరారు. అలాగే ఐటీ కంపెనీల్ని విశాఖకు, పరిశ్రమల్ని తిరుపతి శ్రీసిటీకి కేటాయిస్తున్నట్లు చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యల్ని అధికారులకు వారు గుర్తుచేశారు. అటువంటప్పుడు అమరావతిలో ఏ పరిశ్రమలు ఏర్పాటు చేస్తారో చెప్పాలని కోరారు.దీంతో పాటు తమ భూములు తీసుకుని బదులుగా ఇచ్చే ప్లాట్లు రైల్వేస్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డుకు తూర్పువైపున ఉండేలా ఇవ్వాలని పెదకూరపాడు నియోజకవర్గ రైతులు కోరారు. ప్రస్తుతం ఎకరాకు ఏడాదికి 60 వేల కౌలు ఇవ్వాలని, దాన్ని ఏటా 10 శాతం పెంచుకుంటూ పోవాలని కోరారు. వచ్చే నెల నుంచే ఈ కౌలు చెల్లింపులు చేయాలంటున్నారు. ప్రభుత్వ భూములు, ఆలయ భూములు కాకుండా రిజిస్ట్రేషన్ భూముల్లోనే తమకు ప్లాట్లు ఇవ్వాలంటున్నారు. రైల్వే ప్రాజెక్టుకు భూమి తీసుకుంటున్నారు కాబట్టి తమ పిల్లలకు రైల్వేలో ఉద్యోగాలు కావాలని కోరారు.

# Modi Meets President, Reviews Counter-Terror Mission



Prime Minister Narendra Modi met President Droupadi Murmu at Rashtrapati Bhavan to brief her on the precision military strikes carried out under Operation Sindoor. The strikes, executed early Wednesday morning, targeted nine terror sites in Pakistan and Pakistan-occupied Kashmir (PoK), including key headquarters and training centres of terrorist outfits Lashkar-e-Taiba (LeT) and Jaish-e-Mohammed (JeM). These strikes came two weeks after the deadly terror attack in Pahalgam, Jammu and Kashmir, which claimed the lives of 26 civilians, including one Nepali national."Prime Minister Shri @narendramodi called on President Droupadi Murmu at Rashtrapati Bhavan and briefed her about Operation Sindoor," the president's office wrote in a post on X, confirming the encounter. Pictures of the exchange were also made public.Prime Minister Modi has also delayed his planned trip to Europe due to the heightened tensions between India and Pakistan at the moment. In addition to attending the Nordic Summit in Norway from May 13-17, the planned itinerary included stops in Croatia, Norway, and the Netherlands, according to official sources.

# ‘Indian Strikes an Act of War’: Shehbaz Sharif Warns of Strong Response

Pakistan's Prime Minister Shehbaz Sharif has condemned India's missile strikes on multiple locations in Pakistan-controlled territory, calling them a "cowardly act of war" and declaring that the country is issuing a forceful military response.In a post on X (formerly Twitter), Sharif stated: "Pakistan has every right to respond forcefully to this act of war imposed by India, and a forceful response is being given."The Indian strikes, which occurred as part of "Operation Sindoor," reportedly targeted five sites in Pakistan-administered regions. Pakistan has claimed civilian casualties, while India has maintained that its strikes were focused, measured, and aimed only at terror infrastructure.Sharif emphasized that the "entire nation" stands with the armed forces and said Pakistan's response will be resolute and united."The entire nation stands with our armed forces on how to deal with the enemy," he said.In a sign of mounting tension, Sharif has also convened a meeting of the National Security Committee (NSC) in Islamabad. According to Geo TV, citing Information Minister Attaullah Tarar, the high-level meeting is scheduled for 10am local time to assess the situation and determine Pakistan's next course of action.The NSC meeting will likely involve top military, intelligence, and civilian leadership and could set the tone for Pakistan's diplomatic and strategic posture in response to the Indian operation.Earlier in the day, Pakistan's military confirmed that Indian missiles struck locations including Kotli, Muzaffarabad, and Bahawalpur, prompting a nationwide alert. Pakistan claims it has responded militarily while keeping its airspace and forces on high alert.Meanwhile, India has said its operations were non-escalatory and avoided any civilian or military Pakistani facilities, underscoring what it called a "restrained and calibrated" response to the recent deadly terror attack in Pahalgam, Jammu and Kashmir.

# Operation Sindoor: Rajasthan Seals Pakistan Border, Punjab Police Cancels Leaves Amid Tension

Operation Sindoor has placed states along the India-Pakistan border, especially Rajasthan and Punjab, in a heightened state of alert following India's precise missile strikes in Pakistan and Pakistan-Occupied Kashmir in retaliation for the recent Pahalgam terror incident. Security personnel have put in place stringent security procedures in anticipation of any potential escalation from the Pakistani side.Rajasthan has blocked the whole 1,037-kilometer section of its international border with Pakistan. Personnel of the Border Security Force (BSF) have been directed to shoot at the first sign of any suspicious movement. The Indian Air Force is still on high alert, and combat preparedness is raised throughout the area.Due to Indian fighter jets regularly monitoring and patrolling the airspace, flight operations from Jodhpur, Kishangarh, and Bikaner airports have been halted until May 9 in the western sector. As part of the strategic reaction, missile defence systems have also been activated along the border.The Indian Air Force's Sukhoi-30 MKI planes are conducting continuous air patrols covering the region from Sri Ganganagar in Rajasthan to the Rann of Kutch in Gujarat. With the closure of schools in districts like Bikaner, Sri Ganganagar, Jaisalmer, and Barmer, civilian life has also been affected. In these districts, ongoing exams have been rescheduled. As a precaution, police and railroad employees' leaves have been cancelled in certain regions.Plans for evacuation in the event of an emergency have been made, and villages near the international border have been placed on high alert. In order to combat any airborne threats, anti-drone equipment have been placed close to the border. Blackout orders from midnight to four in the morning have also been issued by authorities in



Jaisalmer and Jodhpur in an effort to impede enemy aircraft's ability to navigate and target at high speeds.Police in Punjab, a bordering state, have also been put on high alert. Public gatherings have been restricted, and all police officer leaves have been cancelled. Due to the growing tensions on the western border, Punjab Chief Minister Bhagwant Mann has cancelled all planned government events.The severity of the current situation is reflected in the multifaceted security measures, as border states continue to exercise vigilance in the face of possible Pakistani reprisals.

# Uttarakhand Chopper Crash: Pilot & 5 Others Killed, 1 Injured



Six people have been killed in a chopper crash in the Gangani area of Uttarakhand on Thursday.The helicopter was on its way to Yamunotri Dham at around 8.50 am when it plunged into a deep gorge. The chopper was operated by a private company. "The helicopter, bearing registration number VT-OXF, was carrying seven individuals, including the pilot, identified as Captain Robin Singh, and six passengers. It was coming from Yamunotri Dham. Upon receiving the alert, teams from the State Disaster Response," Manoj Aswal, in charge Maneri police station said.The Force (SDRF) and local police arrived the site and started search and rescue operation, Aswal added. He claimed that the chopper was found in a gorge approximately 200 to 250 meters deep.One person has been injured in the incident and person has been air lifted for treatment to AIIMS Rishikesh. On the helicopter crash in Uttarkashi district, Uttarakhand CM Pushkar Singh Dhami says, "SDRF and district administration teams have immediately reached the spot for relief and rescue work. I have instructed the administration to provide all possible help to the injured and investigate the accident."

# History Created: 2 Female Officers Lead Indian Briefing!




Generally, the Media briefing that is done on behalf of the Indian Army is primarily done by male representatives and army chief. But this time around India has created history by deploying two of its finest female officers from the Army to brief the nation about the operation that was carried out last night.The briefing was primarily headed by Foreign Secretary Vikram Misri as he said Pakistan has been known to willfully mislead the world and international forums, such as the Financial Action Task Force. The Sajid Mir case, in which this terrorist was declared dead and then, in response to international pressure, brought back to life, found alive and arrested, is the most glaring example. The latest attack in Pahalgam has understandably generated deep anger in Jammu and Kashmir and in other parts of India.On the other hand, one of the female officers who was presented in front of the Media for briefing, Col. Sofiya Qureshi presented videos showing destroyed terror camps, including from the Muridke where those involved in the 2008 Mumbai Terror attacks, Ajmal Kasab and David Headley received their training.”Wing Commander Vyomika Singh said Operation Sindoor was launched by the Indian Armed Forces to deliver justice to the victims of the Pahalgam terror attack and their families. “Nine terrorist camps were targeted and successfully destroyed. The locations were so selected to avoid damage to civilian infrastructures and loss of any civilian lives."India has created history by presenting two of its finest female officers from the army to brief the nation and the hour of concern."

# Pakistan Minister Gets Exposed on TV!



Almost every single discussion in the global circuit is about the antiterrorism activity carried out by the Indian Army against concentrated terrorism camps in Pakistan. The attacks were carried out earlier in the day today, and they have created a new discourse of discussion.On the topic, Pakistan information and broadcast Minister, Tarar was interviewed by Sky News in connection with India's unrelenting war against terrorism. This interview is now going viral on social media, and this is largely due to the fact that the interviewer Yalda Hakim had a pretty strong questionnaire.When the interviewer had asked the Pakistani minister about the act of anti terrorism by the Indian Army, he replied that Pakistan itself has been a victim of terrorism for many years. While this might sound obviously discriminatory, the interviewer quickly picked up on the point, and asked the minister about the same.Yalda Hakim asked the Pakistani minister about his statement where he openly admitted to the Pakistan government, sponsoring terrorism camps. The fact that the minister himself got exposed by contradicting his own words, recently became the focal point of this interview.The double standards of the Pakistani minister, and also that of his Pakistani government got exposed live on television. This interview quickly grabbed the attention and it is leading to multiple points of discussion now.Generally, the interviewers and media personalities are very concerned when it comes to questioning the other people about such sensitive topics. But in this case, the interviewer was very straightforward with her questions to the Pakistani minister and put him in a state of bother.

# Pakistan Announced Emergency!



The anti terrorism military action taken by the Indian Army against 9 terrorism camps in Pakistan is one of the most significant development in world politics in recent years. In this context, the latest developments have been suggesting that Pakistan is undergoing a very dangerous situation now.After India struck the terrorism activity places in Pakistan, a very bad situation was observed in the country and there has been panic going on around the area.In this context, the latest media reports are suggesting that the government of Pakistan has declared a state of emergency in the Punjab province, which is struck by the Indian Army.Pakistan has been put on a 'red alert', with government hospitals across the country ready for any emergency, airspace for all domestic and international flights closed for at least 24 to 36 hours; all educational institutions in capital Islamabad and the Punjab province closed; and, all forces on stand by following the late night Indian air strikes on terror hideouts in different parts of the country.There are also reports that the country has announced medical emergency all across the nation due to the prevailing situation. All the hospitals across the country have been ordered to operate at full capacity, regardless of what happens henceforth.

# Trump Plays Smart On Operation Sindoor: What He Said?



It is already known that the President of United States is one of the most powerful men on the planet and virtual every decision is directly influenced by his commentary. In this context, the current president of United States, Donald Trump has issued a vague statement on the Operation Sindoor which was commissioned by the Indian Army.When asked to respond on the prevailing situation between India and Pakistan, the President of United States had a very peculiar statement.As one would have generally expected, Trump did not pick any favourites here as he clearly implied that he has both the countries in his good books and strategically stated that he wants this prevailing situation to end. Trump noted that he has good ties with both the countries and wants both of them to be on right terms.Trump said It is so terrible. I get along with both. I know both very well. I want to see them work it out, I want to see them stop. Hopefully, they can stop now. They have done tit for tat. We have a good relationship with both. If I can do anything to help, I will be there."This comes shortly after the earlier statement from the United States, president, right from the Oval Office. Earlier, in the day, he had stated "It's a shame. We just heard about it as we were walking in the doors of the Oval. I guess people knew something was going to happen based on a little bit of the past. They've been fighting for a long time. They've been fighting for many, many decades and centuries, if you think about it. I hope it ends very quickly."

# Despite Prevailing Indo-Pak Situation, IPL Continues!



It is already known that India and Pakistan are witnessing a very complex and volatile situation due to the terror attack on Pahalgam and the subsequent anti terrorism attack on Pakistan. At this crucial point in time, the national security is a top cause of concern as the situation is developing every single day.Indian government has clearly communicated that national security is of top priority now, and everyone is advised to follow certain measures to make sure that their own securities is not compromised. This is one of the principal reasons why mock drills were held in 244 places across the country, including Hyderabad.Coming to the topic, now, the latest discussion is about the proceedings regarding the IPL, which is surprisingly progressing as planned without any sort of disturbances.Considering the current security situation and national armed forces operations, the expectation was that the IPL which happens to be a mass cricket league should have to be postponed. But surprisingly, the IPL governing body and the Indian government is very nonchalant about this. Generally, these cricket matches are held with thousands of crowds and managing every layer of security is going to be a very tough task. In this context, it is better not to take any sort of risk and take adequate measures to hold the tournament on good spirits.But for now, the security authorities and the IPL managing board is clearly satisfied with the prevailing security arrangements and they are progressing with the same.

# How Pawan Kalyan's Words About Muslims Were Twisted?



It is an established fact that the political space is loaded with selective propaganda and false narratives that are aimed at defining the politician in question. Every and again we see fake videos being spread about leading politicians in order to make them look bad in the public.It appears that something of this sort has happened for Andhra Pradesh, deputy chief Minister Pawan Kalyan now. His words on the Muslim community have been twisted conveniently to protect him in the bad light.Earlier, during the time of the Pahalgam terror attack, Kalyan had noted that all the terrorist operation are from the Islam community and they selectively eliminated their targets in the area. At the same time, he pointed out that not all Muslims are extremists and noted that it was members of the Kashmiri Muslim community who had saved the victims as well.However, a false narrative was spread in such a way that Kalyan's words were twisted and made look like he had noted that all Muslims are extremists and belong to terrorism.This false narrative was so very prevalent that it eventually related to a police complaint being filed against Kalyan and Hyderabad for his remark on the community. But as it turned out, this was a fabricated narrative that was intended to pull down Kalyan.The original video of Kalyan speech is now going viral on social media, and this is serving as a crucial reminder of what had actually happened.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM










# ఫాస్టెస్ట్ టీ20 సెంచరీ.. అరంగేట్రంలోనే ఉతికారేసిన ఉర్విల్ గురించి తెలుసా?



ఐపీఎల్ 2025 హై-వోల్టేజ్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును 2 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో సీఎస్కే కొత్త ఆటగాడికి అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చింది. ఆ ఆటగాడి మరెవరో కాదు కేకేఆర్ జట్టుపై సిక్సర్లతో విరుచుకుపడిన ఉర్విల్ పటేల్. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉర్విల్ పటేల్ తన సుడిగాలి ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు కొట్టడంతో ఈ యువ ఆటగాడు తన ఐపీఎల్ కెరీర్‌ను అద్భుతంగా ప్రారంభించాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఉర్విల్ పటేల్ ఔటయ్యే ముందు కేవలం 11 బంతుల్లోనే 31 పరుగులు చేశాడు. ఉర్విల్ పటేల్ ఫామ్ కొద్దిసేపు మాత్రమే కొనసాగింది. కానీ ఉర్విల్ బాదిన లాంగ్ సిక్సర్లు సీఎస్కే భవిష్యత్ ఆటగాడిగా ఉండగలడని సూచిస్తున్నాయి.

**ఉర్విల్ పటేల్ ఎవరు?**

ఉర్విల్ పటేల్ గుజరాత్‌లోని మెహ్సానాలో 1998 అక్టోబర్ 17న జన్మించాడు. ఉర్విల్ కుడిచేతి వాటం వికెట్ కీపర్-బ్యాటర్. ఉర్విల్ దేశీయ క్రికెట్‌లో భారత విస్ఫోటక బ్యాటర్లలో ఒకరిగా ఎదిగాడు. ఉర్విల్ దేశీయ క్రికెట్‌లో బరోడా, గుజరాత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టులో భాగంగా ఉన్నాడు.

**ఉర్విల్ పటేల్ కెరీర్**

ఉర్విల్ పటేల్ జనవరి 2018లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరఫున టీ20 అరంగేట్రం చేశాడు. ఫిబ్రవరి 2018లో విజయ్ హజారే ట్రోఫీలో లిస్ట్ ఏ అరంగేట్రం చేశాడు. ఉర్విల్ పటేల్ 2023-24 రంజీ ట్రోఫీ సీజన్‌లో ఫస్ట్-క్లాస్ క్రికెట్ అరంగేట్రం చేశాడు.

**టీ20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ**

2024 నవంబర్‌లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో త్రిపురపై 28 బంతుల్లో సెంచరీ సాధించడం ద్వారా ఉర్విల్ పటేల్ రికార్డు సృష్టించాడు. టీ20 క్రికెట్?లో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన భారతీయుడిగా నిలిచాడు. 35 బంతుల్లో 12 సిక్సర్లు, 7 ఫోర్లతో అజేయంగా 113 పరుగులు చేసి తన జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు. అంతకు ముందు నవంబర్ 2023లో ఉర్విల్ పటేల్ విజయ్ హజారే ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్‌పై 41 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు.

**దేశవాళీ క్రికెట్‌లో రికార్డు ఎలా ఉంది?**

ఉర్విల్ పటేల్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 10 మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో ఉర్విల్ 26.43 సగటుతో 423 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 2 అర్థ సెంచరీలు ఉన్నాయి. ఉర్విల్ పటేల్ అత్యధిక స్కోరు 140. లిస్ట్ ఏలో ఉర్విల్ పటేల్ 22 మ్యాచ్‌లు ఆడి 44 సగటుతో 748 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 2 అర్థ సెంచరీలు ఉన్నాయి. లిస్ట్ ఏలో ఉర్విల్ పటేల్ అత్యథధిక స్కోరు 116 పరుగులు.

**అతడిని కొనుగోలు చేసిన గుజరాత్ టైటాన్స్**

ఐపీఎల్ 2023 వేలంలో ఉర్విల్ పటేల్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది కానీ ఆ సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. దేశీయంగా అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చినప్పటికీ ఉర్విల్ పటేల్ ఐపీఎల్ 2025 వేలంలో అమ్ముడుపోలేదు. అయితే మే 2025లో చెన్నై సూపర్ కింగ్స్ ఉర్విల్ పటేల్‌ను సీజన్ మధ్యలో భర్తీగా పిలిచింది. ఉర్విల్ పటేల్ ట్రయల్ మ్యాచ్‌లలో సీఎస్కే తరఫున 41, 50 పరుగులు చేశాడు.

# రోహిత్ తర్వాత కెప్టెన్ అతడే?

భారత క్రికెట్‌లో కీలక అధ్యాయం ముగిసింది. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో భవిష్యత్ కెప్టెన్ ఎవరనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా.. జూన్‌లో టీమిండియా ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇరు జట్ల మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరగనుంది. అయితే ఈ పర్యటనకు ముందు రోహిత్ శర్మ టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. రోహిత్ శర్మ నిన్న సోషల్ మీడియా ఒక పోస్టును షేర్ చేయడం ద్వారా ఈ షాకింగ్ విషయాన్ని అభిమానులతో పంచుకున్నాడు. ఇప్పుడు రోహిత్ తర్వాత టెస్ట్ జట్టుకు కెప్టెన్ ను ఎంపిక చేయడం సెలెక్టర్ల ముందున్న పెద్ద సవాలు. కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్ , జస్‌ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్ పేర్లు ముందంజలో ఉన్నాయి. బుమ్రా, రాహుల్ ఇంగ్లాండ్ పర్యటనలో కెప్టెన్‌గా మారడం కష్టమని క్రీడా నిపుణులు భావిస్తున్నారు.అయితే ప్రస్తుతం వైస్ కెప్టెన్‌గా ఉన్న శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు దక్కొచ్చని వార్తలు వస్తున్నాయి. ఓ నివేదిక ప్రకారం.. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్టర్ల బృందం ఇంగ్లాండ్ పర్యటనకు శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీని గురించి ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రకటనకు ముందు సెలెక్టర్లు గిల్ గురించి బీసీసీఐతో మాట్లాడతారని సమాచారం.ఇంగ్లాండ్ పర్యటనలో టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ సిరీస్‌లోని 5 మ్యాచ్‌లూ ఆడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. పనిభారం నిర్వహణ కారణంగా బుమ్రా మొత్తం సిరీస్ ఆడలేడని సమాచారం. బుమ్రా మంచి కెప్టెనే అయినా ఫిట్‌నెస్, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని శుభ్‌మన్ గిల్‌కే టెస్ట్ కెప్టెన్సీ పగ్గాలు దక్కే అవకాశం ఉంది. అయితే బుమ్రా వైస్ కెప్టెన్‌గా కొనసాగవచ్చు.బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సమయంలో బుమ్రా గాయపడ్డాడు. ఆ తర్వాత బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా దూరంగా ఉండాల్సి వచ్చింది. బుమ్రా ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లలో కొన్నింటిలో కూడా ఆడలేకపోయాడు. అటువంటి పరిస్థితిలో బుమ్రా ఫిట్‌నెస్ విషయంలో బీసీసీఐ ఎటువంటి రిస్క్ తీసుకోవాలనుకోదు.

# ఫరియా రెడ్ గ్లామర్.. వ్వాటే క్యూట్ లుక్స్!

ఫరియా అబ్దుల్లా మరోసారి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎరుపు రంగు డ్రెస్‌లో ఆమె ఫోజులు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా ఆమె స్టైలిష్ లుక్, వెనకకీ వదిలిన జుట్టు, ఫ్లవర్ హేర్ పిన్ స్టయిల్ ఆమెకు మరింత ప్రత్యేకత తెచ్చింది. ఒక్కో ఫొటోలో ఫరియా ఇచ్చిన హావభావాలు ఫ్యాన్స్‌కి కనువిందు చేస్తున్నాయి.ఫరియా కెరీర్ విషయానికొస్తే.. 'జాతిరత్నాలు' మూవీతో ఘనవిజయం అందుకున్న ఈ బ్యూటీ, ఆ తర్వాత 'మత్తు వదలరా 2', 'లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్' వంటి సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. మొదటి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ఫరియా, టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. తన సొగసు, టాలెంట్ ను: రెండింటినీ సమంగా హైలెట్ చేస్తూ, గ్లామర్ పరంగా కూడా ఎక్స్‌ప్లోర్ అవుతోంది.ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఈ ఫొటో షూట్ మరికొంత మంది డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ కళ్లల్లో పడేలా చేసింది. ఎరుపు రంగు గౌన్‌తో చేసిన ఈ బోల్డ్ ఫొటో షూట్‌లో ఫరియా గ్లామర్, క్యూట్‌నెస్ రెండింటినీ సమపాళ్లలో చూపించింది. ఫొటోలు మాత్రమే కాదు, అవి తీసిన విధానం, లైట్ ఎఫెక్ట్స్, ఫరియా ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ అన్నీ ఆన్‌లైన్‌లో మళ్లీ ట్రెండ్ అవుతున్నాయి.ఫరియా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి, తరచూ ఫ్యాషన్ ఫొటోషూట్లతో పాటు వ్యక్తిగత లైఫ్‌కి సంబంధించిన కొన్ని ఫన్నీ అప్‌డేట్స్ కూడా షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాన్స్‌కి క్లోజ్‌గా ఉండే ప్రయత్నం చేస్తూ, ఒక వెర్సటైల్ యాక్ట్రెస్‌గా తనను మలచుకుంటోంది. తన నెక్ట్స్ ప్రాజెక్ట్స్‌లో అమ్మడు ఏ విధంగా ఆకట్టుకుంటుందో చూడాలి. చివరగా మత్తు వదలరా 2సినిమాతో అమ్మడు మంచి విజయాన్ని అందుకుంది. ఇక నెక్ట్స్ ఒక తమిళ సినిమాలో కనిపించనుంది. తెలుగులో కూడా ఒక రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నట్లు టాక్.



# వింటేజ్ లుక్‌లో దివి అందాల మాయ



టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దివి సోషల్ మీడియాలో తరచూ డిఫరెంట్ ఫొటోలతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా ఆమె ట్రెడిషనల్ లుక్స్ లో చాలా అందంగా ఉంటుందని ఫ్యాన్స్ పాజిటివ్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ఇక లేటెస్ట్ గా షేర్ చేసిన వింటేజ్ స్టైల్ ఫోటోషూట్ ఫ్యాన్స్ ను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తెల్లని షర్ట్, బ్లాక్ ప్యాంట్ లో వింతగా సస్పెండర్స్ ధరించిన లుక్ లో డివి ఎంతో ఎలిగెంట్ గా, స్టైలిష్ గా కనిపిస్తోంది.వింటేజ్ లుక్ కి తగ్గట్టుగా ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఈ ఫోటోలు కాస్త సీరియస్ గానూ, కాస్త స్టైలిష్ గానూ, దివి విభిన్న మూడ్ లను చూపిస్తున్నట్లు ఉన్నాయి. దివి మొదట మోడలింగ్ రంగంలో ప్రవేశించి అక్కడ నుంచి టెలివిజన్, వెబ్ సిరీస్ ద్వారా గుర్తింపు పొందింది. 'బిగ్ బాస్' రియాలిటీ షో ద్వారా ఆమెకి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ వచ్చింది. ఆ తర్వాత సినిమాల్లో కూడా చిన్న చిన్న అవకాశాలు అందుకుని తనకంటూ ఒక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.దివి ప్రత్యేకత ఏమిటంటే, ఆమె ఎప్పుడూ గ్లామర్ మాత్రమే కాదు, తన నటనతో కూడా ఆకట్టుకోవాలని కష్టపడుతుండటం. ఈ ఫోటోషూట్ లో దివి మరింత రిఫ్రెష్ గా, కొత్తగా కనిపిస్తోంది. సింపుల్ మేకప్, నేచురల్ హెయిర్‌స్టైల్ తో ఆమె అందం మరింత నిండుగా కనిపిస్తోంది. అభిమానులు ఈ ఫోటోలు చూసి "సూపర్ లుక్", గ్లామర్ క్వీన్.. అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివి తరచూ సోషల్ మీడియాలో ఇలా కొత్త కొత్త లుక్స్ తో అభిమానులకు కనువిందు చేస్తూ ఉంటుంది.ప్రస్తుతం దివి పలు ఓటీటీ ప్రాజెక్టులు, ఈవెంట్ హోస్టింగ్, వెబ్ కంటెంట్ తో బిజీగా ఉంది. త్వరలోనే ఆమె ఓ కొత్త సినిమా ప్రకటన ఇవ్వనున్నట్టు టాక్. దివి గ్లామర్ ఫోటోషూట్స్ లోనే కాదు, తన వర్క్ కి డెడికేషన్ చూపిస్తూ క్రమంగా ఎదుగుతూ వస్తోంది. ఈ ఫోటోలు చూస్తే మాత్రం మరోసారి ఆమె ఎంతగా ట్రెండీగా ఆత్మవిశ్వాసంగా ఉంటుందో తెలుస్తుంది. మొత్తం గా ఈ వింటేజ్ లుక్ లో డివి ఫ్యాషన్ మరియు క్యూట్ ఎటిట్యూడ్ రెండింటినీ చూపిస్తూ ఫాలోవర్ల గుండెల్లో దూసుకెళ్లింది. ఇక ఆమె తదుపరి ప్రాజెక్ట్స్ ఏ విధంగా ఉంటాయో చూడాలి.

# కత్రినా కూడా వెయిట్ చేస్తుందట..!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ఇప్పుడు అంతగా ఫాం లో లేదు కానీ ఒకప్పుడు అమ్మడు బాక్సాఫీస్ ని షేక్ చేసిన విషయం తెలిసిందే. బీ టౌన్ ఆడియన్స్ డ్రీం గర్ల్ గా కత్రినా అదరగొట్టేసింది. 2003 భూమ్ సినిమాతో బాలీవుడ్ కెరీర్ మొదలు పెట్టిన అమ్మడు ఇప్పటికీ అదే క్రేజ్ కొనసాగిస్తుంది. ఐతే ఆఫ్టర్ మ్యారేజ్ కాస్త దూకుడు తగ్గినా కత్రినా పాపులారిటీ మాత్రం అలానే ఉంది. అంతకుముందు ఏడాదికి 2, 3 సినిమాల్లో నటించిన కత్రినా కైఫ్ ఇప్పుడు ఒకటి మాత్రమే చేస్తుంది.లాస్ట్ ఇయర్ మెర్రీ క్రిస్ మస్ తో అలరించిన కత్రినా కైఫ్ నెక్ట్స్ హౌజ్ ఫుల్ 5 తో రాబోతుంది. పెళ్లైనా ఆమె గ్లామర్ విషయంలో ఏమాత్రం తగ్గట్లేదు. ఐతే ఆఫ్టర్ మ్యారేజ్ అమ్మడు సెలెక్టెడ్ సినిమాలే చేస్తుంది. ఐతే ఈమధ్య బాలీవుడ్ హీరోయిన్స్ అంతా కూడా పాన్ ఇండియా మోజులో పడ్డారు. అందుకే తెలుగులో చేస్తున్న పాన్ ఇండియా సినిమాల వైపు చూస్తున్నారు.ఇప్పటికే బాలీవుడ్ భామలు అలియా భట్, దీపిక పదుకొనె, దిశా పటాని, కియరా అద్వాని, జాన్వి కపూర్ ఇలా అందరు కూడా బాలీవుడ్ నుంచి టాలీవుడ్ షిఫ్ట్ అయ్యారు. ఇక్కడ సినిమా ఛాన్స్ వస్తే మాత్రం అసలు వదులుకోవట్లేదు. ఐతే వీళ్లందరి కన్నా ముందే కత్రినా కైఫ్ తెలుగు ఆడియన్స్ కు పరిచయం ఉంది. భూమ్ తర్వాత అమ్మడు రెండో సినిమానే తెలుగులో వెంకటేష్ తో కలిసి మల్లీశ్వరి సినిమా చేసింది. బాలకృష్ణతో అల్లరి పిడుగు సినిమా కూడా చేసింది.తెలుగులో రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇటు వైపు చూడని కత్రినా ఇన్నాళ్లకు మళ్లీ టాలీవుడ్ మీద ఆసక్తి చూపిస్తుందని తెలుస్తుంది. కత్రినా ఓకే అనాలే కానీ మన మేకర్స్ ఆమెను ఒప్పించి స్టార్ సినిమాలో చేయించేస్తారు. ఐతే ఏ సినిమా పడితే ఆ సినిమా కాకుండా మంచి బజ్ ఉన్న సినిమా.. పాన్ ఇండియా మొత్తం ఊపేసే సినిమా చేయాలని కత్రినా భావిస్తుంది. అలాంటి అవకాశం వస్తే మాత్రం వెంటనే యెస్ చెప్పేయాలని చూస్తుందట. మరి ఇన్నేళ్ల తర్వాత కంత్రినాని మళ్లీ తెలుగు తెర మీదకు తెచ్చే ప్రయత్నం ఎవరు చేస్తారన్నది చూడాలి. కత్రినా టాలీవుడ్ ఎంట్రీ కోసం అమ్మడి ఫ్యాన్స్ కూడా ఎగ్జైటింగ్ గా ఉన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM